# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, మే 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# భారత్ ఉగ్రరూపం

## పాక్ ఇక పాతాళం

- పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ
- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్
- ఆపరేషన్ సిందూర్ ఆరంభం మాత్రమే
- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్‌లో చిరకాల ఉగ్రవాది హతం
- కాందహార్ విమాన హైజాకర్ అబ్దుల్ రవూఫ్ మృతి

2లో



# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- మైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేంవత్

2లో



2లో

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే..మీకు నూకలు చెల్లినట్లే

- భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే
- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సిఎం




# మెడికల్ కాలేజీ ద్వారాద పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు

**ఖమ్మం:** ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో


## అంతిమ యాత్ర



శ్రీ బండారి రాజిరెడ్డి గారు

ఉప్పల్ మాజీ శాసనసభ్యులు

అంత్యక్రియలు : మా వ్యవసాయ క్షేత్రం కీసర మండలం చీర్యాలలో

SCAN FOR LOCATION

రేపు ( 09.05.2025 శుక్రవారం) మధ్యాహ్నం 3 గంటలకు హబ్సిగూడ లోని మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గారి నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుంది.

- మీ బండారి లక్ష్మారెడ్డి - శాసనసభ్యులు ఉప్పల్

# కల్లుగీత కార్మికుడిగా జీవనం సాగిస్తూ తన పిల్లలను విద్యావంతులుగా

# తీర్చిదిద్దిన రాపర్తి బుచ్చయ్య గౌడ్-రాములమ్మ దంపతులు

**పిల్లలు విద్యావంతులైతే వాళ్ల కుటుంబం యొక్క సామాజిక "ఆర్థిక "స్థితి మెరుగుపడుతుందని సమాజంలో గౌరవనీయమైన స్థానాన్ని సంపాదిస్తారు అని బలంగా నమ్మిన-రాపర్తి బుచ్చయ్య గౌడ్**

**నా పిల్లలు విద్యావంతులు కావడం వల్లే వారి లక్ష్యాలను సాధించగలుగుతున్నారు నేడు సమాజానికి సహాయం చేయగలుగుతున్నారు.!**

**రాపర్తి బుచ్చయ్య గౌడ్-రాములమ్మ వివాహ స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా వార్త మిర్రర్ ప్రతినిధి స్పెషల్ స్టోరీ**







సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాపర్తి బుచ్చయ్య గౌడ్ -రాములమ్మ దంపతులు నిరుపేద కుటుంబంలో కల్లుగీత కార్మికుడిగా చిన్న వ్యవసాయంతో జీవనం సాగిస్తున్న రాపర్తి బుచ్చయ్య గౌడ్ – రాములమ్మకు నలుగురు సంతానం ముగ్గురు కుమారులు ఒక కూతురు, రాపర్తి బుచ్చయ్య గౌడ్ కల్లుగీతా కార్మికుడిగా చిన్న వ్యవసాయంతో తమ పిల్లలను విద్యావంతులుగా ఉన్నత చదువులు చదివించాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకున్నాడు, నాడు ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్న తమ పిల్లలు చదువుకు కావలసినవన్నీ సమకూర్చే వారు. ఆర్థిక ఇబ్బందులను లెక్కచేయకుండా పిల్లలకు విద్య ముఖ్యమని భావించారు. రాపర్తి బుచ్చయ్య గౌడ్ వార్త మిర్రర్ ప్రతినిధి తో మాట్లాడుతూ నేను చదువుకోలేదు, చదువు లేక నేను ఎన్నో ఇబ్బందులు పడ్డాను ఆ పరిస్థితి నా పిల్లలకు రావద్దని ముఖ్య ఉద్దేశంతో నేనెంత ఆర్థిక ఇబ్బందులు ఉన్న నా పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను, పిల్లల చదువుతో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా తట్టుకున్నానని తెలిపారు. మన పిల్లలు విద్యావంతులైనప్పుడు వారి వ్యక్తిగత అభివృద్ధికి మరియు కుటుంబం మొత్తానికి కూడా చాలా మేలు చేస్తుంది అన్నారు, వీళ్లు విద్యావంతులైనప్పుడే వారి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలరు అంతేకాకుండా ఆ కుటుంబం యొక్క సామాజిక – ఆర్థిక స్థితిని కూడా పెంచుతుందని అన్నారు, విద్యావంతులైన పిల్లలకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సమాజంలో మంచి పేరు లభిస్తుందని వారి పిల్లలకు కూడా మంచి విద్యను క్రమశిక్షణతో ఉన్నతులుగా పెంచగలుగుతారని తెలిపారు. నేను కాంగ్రెస్ వీరాభిమానిని నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యునిగా పనిచేస్తున్నాను నాకు మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి నారాయణపూర్ చౌరస్తాలోని రామలింగేశ్వర స్వామి ఆలయానికి చైర్మన్ గా ఎన్నుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ గా పోటీ చేసే అవకాశం కూడా ఇచ్చిందని తెలిపారు. నారాయణపురం గౌడ సంఘం లో సభ్యునిగా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని తెలిపారు

**రాపర్తి బుచ్చయ్య గౌడ్- రాములమ్మ కుమారులు- కూతురు నిర్వహిస్తున్న బాధ్యతలు.!**

1, రాపర్తి వెంకటేష్ గౌడ్ హైకోర్టు అడ్వకేట్ గా జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా సంస్థాన్ నారాయణపురం వివేకానంద యువకేంద్ర అధ్యక్షుడిగా తన సేవలను కొనసాగిస్తున్నారు

2, రాపర్తి సురేష్ గౌడ్ స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల కమిటీ చైర్మన్ గా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ గా తాను పుట్టిన గ్రామానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి స్తూ.! నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ.! పూర్ణ నంది తెలుగు తేజం అవార్డు గ్రహీతగా నిలిచారు

3 రాపర్తి సంతోష్ గౌడ్ యువ పారిశ్రామికవేత్తగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ. స్వగ్రామంలో రైస్ మిల్లు నడుపుతూ యువతకు వ్యాపారాల్లో ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారు

4 కూతురు గంగాపురం సరిత ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా విద్యార్థిని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇస్తూ, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నారు

శనివారం తేదీ 10-05-2025 నాడు రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో రాపర్తి బుచ్చయ్య గౌడ్ - రాములమ్మ వారి వివాహ సర్వోత్సవ (50 వ పెండ్లి రోజు కార్యక్రమాన్ని ) కుమారులు రాపర్తి వెంకటేష్ గౌడ్, రాపర్తి సురేష్ గౌడ్, రాపర్తి సంతోష్ గౌడ్, కూతురు గంగపురం సరిత స్వర్ణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు

# ప్రజల మనిషి మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఇకలేరు

**కాప్రా మున్సిపాలిటీ చైర్మన్ గా రాజకీయ ప్రస్థానం**

**ఉప్పల్ నియోజకవర్గం మొట్టమొదటి ఎమ్మెల్యే**

**మచ్చలేని స్వచ్ఛమైన రాజకీయ నేత**

**పేదవారికి నేనున్నానంటూ కొండంత భరోసా**

**కాప్రా అంటేనే బండారి రాజిరెడ్డి గా గుర్తింపు**


**నాటి అభివృద్ధి నేటికీ ఆదర్శం**

**ముక్కు సూటి తనం ఆయన నైజం**

**రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ సుపరిపాలన**











కాప్రా,వార్త మిర్రర్ మే 8:ప్రజల మనిషి ఉప్పల్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి తీరని లోటని ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు.ఉప్పల్ నియోజకవర్గంలో కీ:శే:బండారి రాజిరెడ్డి అంటే బహుశా తెలియని వారు ఉండరేమో. ఉప్పల్ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు(అన్న) బండారు రాజిరెడ్డి.దశాబ్దాల రాజకీయ ప్రస్థానం ఉన్న నేత,మొట్ట మొదటి కాప్ర మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు విశేష సేవలు అందించారు.2009 లో ఉప్పల్ నియోజకవర్గము ఏర్పడ్డ తరువాత ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి సేవలు అందించి ప్రజల మదిలో చిరస్థాయిగా మన్ననలు పొందిన ప్రజా నాయకులు బండారి రాజిరెడ్డి.తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబెర్ గా కొనసాగారు.పార్టీలకు అతీతంగా ఎవరు వెళ్లినా సహాయం చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం.ముక్కుసూటితనం,నిస్వార్ధ నేత,కుల మతాలకు అతీతంగా వ్యవహరించారు.దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన నేతగా ఎదిగారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు చిరస్థాయిగా మదిలో నిలిచే మహోన్నత వ్యక్తి బండారి రాజిరెడ్డి.మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మరణించారని తెలియటంతో ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజలు నాయకులు కార్యకర్తలు హబ్సిగూడలోని ఆయన నివాసానికి విచ్చేసి ఘన నివాళులు అర్పించారు.ఆయనతో సన్నిహితంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరూ కన్నీటి ప్రియతమయ్యారు. మచ్చలేని నాయకుడు,అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి నిస్వార్థంతో కాప్రా పుర ప్రజలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి అన్నారు.కాప్రా అంటేనే బండారి రాజిరెడ్డి,బండారి రాజిరెడ్డి అంటేనే కాప్రా అనే గుర్తింపు ఆయన సేవలతో ముడిపడిందన్నారు.తనను నమ్ముకున్న వారికి నేనున్నానంటూ భుజం తట్టి ప్రోత్సహించి ఎంతోమందికి రాజకీయ బిక్షను ప్రసాదించారు.మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని కైలాసగిరి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ గా దేవాలయ అభివృద్ధికి కొనసాగుతూ ఎంతగానో కృషి చేశారు.మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి నివాసంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కె.పి వివేకనంద గౌడ్,ఎమ్మెల్సీ మధు సుధన చారి,మాజీ ఎమ్మెల్యేలు భేతి సుభాష్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, ఆకుల రాజేందర్,ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,ఉప్పల్,కాప్రా సర్కిళ్లకు సంబంధించిన కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పార్టీలకు అతీతంగా కాలనీ సంక్షేమ సంఘాలు, నాయకులు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఘనంగా నివాళు లర్పించారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి అంత్యక్రియలు హబ్సిగూడ లోని ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమై కీసర మండలం చీర్యాలలోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మొదటి పేజి తరువాయి

### కాంగ్రెస్‌కు పాలనచేతకావడం లేదు

అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టు-బడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటు-గా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్ధవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు.

### మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

### దద్దరిల్లిన కర్రెగుట్టలు

అధికారులు చెబుతున్నారు. భీకర ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. దిల్లీ నుంచి సీఆర్పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్, ఛత్తీస్‌గఢ్ నక్సల్స్ ఆపరేషన్ ఏడీజీ వివేకానంద సిన్హా, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆ ప్రాంతంలో భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో విస్తరించిన కర్రెగుట్టల ప్రాంతంలో గత నెల 22న ప్రారంభమైన ఆపరేషన్ 16 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇక్కడ రెండు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందగా.. గత నెల 24న ఎదురుకాల్పుల్లో ముగ్గురు పీఎల్‌జీఏ సభ్యులు మృతి చెందిన సంగతి తెలిసిందే. లొంగిపోవడం మినహా మావోయిస్టులకు మరో మార్గం లేదని ఐజీ సుందర్‌రాజ్ మరోసారి స్పష్టం చేశారు. కర్రెగుట్టల్లోని దోబే, నీలంసాయి, డోలి, తడపలలో తాత్కాలిక బేస్ క్యాంపులను ఏర్పాటు చేసిన భద్రతా బలగాలు.. కీలకమైన మరో కొండ ప్రాంతాన్ని అధీనంలోకి తెచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నాయి. కర్రెగుట్టల్లో ఆపరేషన్‌లో చిత్రీకరించిన వీడియోల్లో తొలిసారి హెవీ మెషీన్ గన్ (హెచ్ఎంజీ)ను గుర్తించినట్లు తెలిసింది. దీనికి తూటాలతో కూడిన బెల్ట్‌ను సెట్ చేసి వాడుతుంటారు. ఆ బెల్ట్‌లో 235 తూటాలు ఉంటాయి. ఒక్కసారి ట్రిగ్గర్ నొక్కితే అన్నీ అయ్యే వరకూ గుళ్ల వర్షం కురిపిస్తుంది.

### బండి కార్యాలయానికి బెదరింపులు

చెందిన కేపీ రావు.. ఈ ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కేపీరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఆ తర్వాత అతడిని పోలీసులు విచారిస్తున్నారు. అయితే గతంలో సైతం కేపీ రావు.. లంచాల కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు- పలువురు రాజకీయ నాయకులకు ఈ తరహా ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడే వారని పోలీసుల విచారణలో గుర్తించారు.

### తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు- తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది. కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది.



## చిన్నపాటి సాంకేతికతతో లెక్కలు సులభంగా చేయొచ్చు - సి ఎల్. జీ. నాథ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నాలుగవ రోజు లో భాగం గా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఆహ్వానం మేరకు అర్ బి ఐ రిటైర్డ్ ఉద్యోగి సీఎల్. జి నాథ్ పాఠశాల కు విచ్చేసి ప్రార్ధన లో పాల్గొని గణితం పట్ల ఆసక్తి, అభిరుచి, సులభమైన పద్ధతి లో గణితం నేర్పడానికి అనువుగా క్విక్కర్ లెర్నింగ్ అనే సమూహం తో తను పరిశోధించిన గణిత భావనలు పిల్లలకు నేర్పించారు. ఎక్కాలు లేకుండా కేవలం 100 అంకెలతో 9 లోపు సంఖ్య ల గుణాకార భావన, వితౌట్ బారోయింగ్, సబ్ట్రాక్షన్, 1వ తరగతి విద్యార్థుల కు కేవలం ఐదు అంకెలతో ( 1,2,3,4,5) కూడిక లను నేర్పే విధానం అవగాహన పరిచి పిల్లల చే చేయించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జర్నలిస్ట్ నర్సింలు తన పిల్లల తో, పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు కుమార్తె తో పాల్గొని ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గురించి సమ్మర్ క్యాంప్ నడిచే విధానం పట్ల ఆనందిస్తూ ప్రోత్సహిస్తూ అభినందించి పిల్లలకు మంచి సూచనలు చేశారు.




## రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయాల నుండి కొన్ని కోర్టుల తరలింపు ప్రక్రియను నిలిపివేయాలి

జడ్జీలకు వినతిపత్రం సమర్పించిన రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు

ఎల్బీనగర్, 8 మే రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయాల నుండి కొన్ని కోర్టులను జిల్లా లోని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చాలా బాధాకరమని, ఈ కారణంగా ఎల్ బి నగర్ రంగారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలో కోర్టుల వెలితి మరియు న్యాయవాదులకు తీవ్ర ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషమై రంగారెడ్డి జిల్లా బార్ సంఘం, హైకోర్టు, రంగా రెడ్డి జిల్లా, మేడ్చల్ జిల్లా జడ్జీల తో సంప్రదించి తరలింపు ప్రక్రియను నిలిపివేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రంగా రెడ్డి జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి బాశెట్టి కార్తీక్, సంయుక్త కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి లకు మాజీ సంయుక్త కార్యదర్శి రంగా ప్రవీణ్ కుమార్, పైల్ల అరవింద రెడ్డి, పరమేశ్వర్, ప్రభాకర్ గౌడ్, పరిగి సురేందర్ రెడ్డి, మల్లా రెడ్డి మొదలగు న్యాయవాదులు వినతి పత్రం సమర్పించారు.




## అధైర్య పడొద్దు అండగా నేనుంటా

### - బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ మే 8 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన నేరళ్లపల్లి రాములు 10 రోజుల క్రితం ప్రమాదంలో మృతి చెందారు.బిజెపి పార్టీ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటి అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపి బిజెపి పార్టీ నాయకుల ద్వారా రూ "5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. మృతుడు కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్,బండి మల్లేష్,కొమ్ము శ్రీను, ఆంజనేయులు, వార్డు సభ్యులు ఆంజనేయులు, లక్ష్మయ్య కుమార్,మహేష్, సుధాకర్,శేఖర్, నరేష్,రమేష్, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## రాసాల వారి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం. రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సగర భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ – అలివేలు కుమార్తె ప్రవంతి– మధుసాగర్ ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులనిద్దరినీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, రాచకొండ రవి, కొండగిరిగౌడ్, పాశం కృష్ణ, తెలంగాణ బిక్షం, చిలువేరు లారీ బిక్షం, ఎడ్ల సత్తయ్య,దశరథ,పాండురంగ నాయక్, వెంకటేశం గౌడ్, చిలువేరు శంకర్, డాక్టర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**

**- ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన**

**- పుస్తకప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు**




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని పి ఏ సి. చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలిపారు. ఈ నెల 16 నుంచి 25 వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనున్నదనీ అన్నారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని గాంధీ అన్నారు. మియాపూర్‌లోని శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన శక్తి నగర్ నివాసి అండాకారి శ్రీనివాస్ కుటుంబానికి 55 వేల ఆర్థిక సాయం అంద జేసిన శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

ఎల్బీనగర్, 8 మే వనస్థలిపురం డివిజన్ పరిధిలోనిశక్తి నగర్ రోడ్ నెంబర్ 4 / ఎఫ్ నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన అండే కారి కటిక శ్రీనివాస్ గుండె పోటుతో మరణించాడు. పేద కుటుంబమైన శ్రీనివాస మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్బన బోయిన అజయ్ కుమార్ యాదవ్ తో పాటు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తమ వంతు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చారు. కుటుంబం వారి కుటుంబానికి పేద దిక్కు శ్రీనివాస్ తీరని లోటు వారి కుటుంబానికి మన కాలనీ సభ్యులు తోచిన విధంగా ఆర్థిక సాయం చేద్దాం అని ముందుకు వచ్చినారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కాలనీవాసులు తమ వంతు సహాయంగా 55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. బీదరికంలో ఉన్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ వంతు ఆర్థిక సహాయం అందించి ముందుకు వచ్చిన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులకు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అజయ్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబాన్ని ఆదుకొని ఆర్థికంగా మరింత సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని అజయ్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎండి ఖాదర్, కాసర్ల వెంకటరెడ్డి, జి.



కృష్ణ, కొత్త కృష్ణయ్య ముదిరాజ్, సంతోష్ రెడ్డి శ్రీధర్, పైళ్ల మహేందర్ రెడ్డి, లింగం, పొడిచేటి సత్యనారాయణ, జింకపల్లి రాంరెడ్డి, లక్ష్మయ్య, రవీందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లింగాచారి, జూలూరు లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో లాభాలు బాగు

**ఎకరాకు రూ.1.25లక్షల ఆదాయం**

**అంతర్ పంటలతో అదనంగా 40-50వేల ఆదాయం**

**డ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు**

**జిల్లా మేనేజర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి**





మిర్యాలగూడ , మే 8 :–( వార్త మిర్రర్) ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుం దని అన్నారు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి. దామరచర్ల మండల కేంద్రంలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ యొక్కప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు, ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. 1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40–50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితినిప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలు పై కూడా ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను,జీడయ్య, మొయినొద్దీన్ తమ అనుభవా లను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సమావేశంతో గ్రామ రైతుల్లో మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు.



## దాదాసాహెబ్ ఫాల్కే మెమోరియల్ అవార్డు గ్రహీత చిరందాసు ధనుంజయ కు ఘన సన్మానం

### - కొండ లక్ష్మణ్ బాపూజీ డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా జన్మ ధన్యం - ధనుంజయ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి


భారతీయ సినిమాకు గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే పురస్కారం భారతీయ సినిమా పితామహుడుగా భావించబడే దాదాసాహెబ్ ఫాల్కేఅవార్డు అందుకున్న చౌటుప్పల్ నివాసి, నల్గొండ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ అవార్డు అందుకున్న సందర్భంగా స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బాల్యం వెంకటాచలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్త గుర్రం వెంకటేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ధనంజయ మాట్లాడుతూ తెలంగాణ బాపు కొండా లక్ష్మణ్ బాపూజీ వారు జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాలకు మరియు మన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా తెలంగాణ మొదటి నుండి ఉద్యమానికి జీవం పోసిన కొండ లక్ష్మణ్ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా యొక్క జన్మ ధన్యమైందని తెలియజేశారు త్వరలో పోచంపల్లి డిజైన్ల విషయంలో నైపుణ్యతను కలిగి ఆర్థికంగా లేక ఎంతోమంది నేత కార్మికులు మరుగున పడుతున్నారు వీరిపై డాక్యుమెంటరీ చిత్రానికి ప్రయత్నం చేస్తున్నాం అని తెలియజేశారు



## దాదాసాహెబ్ ఆర్కే మెమోరియల్ అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించిన... సీతారామచంద్రస్వామి దేవాలయ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి...

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 08

భారతీయ చలనచిత్ర ప్రముఖ దర్శకుడు కీర్తిశేషులు దాదాసాహెబ్ ఆర్కే మెమోరియల్ అవార్డు అందుకున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ వ్యాపారవేత్త నల్గొండ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు తిరందాస్ ధనుంజయని అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బాల్యం వెంకటాచలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్త గుర్రం వెంకటేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ధనంజయ మాట్లాడుతూ తెలంగాణ బాపు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వారు జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాలకు మన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా తెలంగాణ మొదటి నుండి ఉద్యమానికి జీవం పోసిన కొండ లక్ష్మణ్ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా యొక్క జన్మ ధన్యమైందని తెలియజేశారు. త్వరలో పోచంపల్లి డిజైన్ల విషయంలో నైపుణ్యతను కలిగి ఆర్థికంగా లేక ఎంతోమంది నేత కార్మికులు మరుగున పడుతున్నారు డాక్యుమెంటరీ చిత్రానికి ప్రయత్నం చేస్తున్నాం అని తెలియజేశారు.....



## రాసాల వెంకటేష్ సాగర్ కూతురు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న.

### రాసాల వెంకటేష్ సాగర్ మిత్రులు.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోనీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్–అలివేలు కూతురు స్రవంతి –మధు సాగర్ ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన, రాసాల వెంకటేష్ సాగర్ మిత్రులు వార్త మిర్రర్ ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ సంగిశెట్టి ధనంజయ్, ప్రముఖ వ్యాపారవేత్త తడబోయిన శీను, బిఆర్ఎస్ నాయకులు పొట్ట జనార్ధన్, రైస్ మిల్ యజమాని దాచేపల్లి ఉమాశంకర్, సూరపల్లి రాజేష్, తదితర మిత్రులు రసాల వారి శుభకార్యం లో పాల్గొన్నారు.

## మలమహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నిక..



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 08

చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మండారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## మళ్లీ షాకిచ్చిన బంగారం.. ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే..

భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి.

శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

## భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా?

రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట–పాట్నా, చెన్నై–జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు..భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట–పాట్నా, చెన్నై–జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట–పాట్నా, చెన్నై–జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలంగాణ ఉద్యమకారుడు కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు ఇంగ్లీష్ విభాగంలో డాక్టరేట్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 8 .... ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగ%శీ% లో ఓయూ నుంచి కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కి డాక్టరేట్ వరించింది. ఎన్హెన్సింగ్ సాఫ్ట్ స్కిల్స్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ ఆఫ్ ప్రొఫెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ: ఏ స్టడీ" (తెలంగాణలో ప్రొఫెషనల్ కోర్సుల్లో చదువుతున్న విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్ సాహిత్యం ద్వారా ఎలా అభివృద్ధి చేయవచ్చో %–% ఒక అధ్యయనం") అనే అంశంపై డా. కొండా నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టరేట్ (%ళాప్త్ర.ణ%.) అవార్డు లభించింది. తన పరిశోధన గ్రంథంను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాడిన అమరవీరులు, పోరాటయోధులు, గుర్తింపులేని వీరులందరికీ అంకితం చేశారు. ఇది ఉద్యమ పట్ల ఆయన గల గౌరవానికి నిలువెత్తు నిదర్శనం.తన విజయానికి తోడ్పడిన తన పరిశోధన మార్గదర్శకుడు డా. కొండా నాగేశ్వరరావుకి, ప్రొఫెసర్ విజయ (విభాగాధిపతి), ప్రొఫెసర్ పరిమళ కులకర్ణి (%దీశీ%), ప్రొఫెసర్ సి. మురళికృష్ణ, ప్రొఫెసర్ వై. ఎల్. శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్లు క్రిస్టోఫర్, జె. మాధవి, మెలిసా హెలెన్ కి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.డా. బాలకృష్ణ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గ్రామ రైతు కుటుంబం చెందిన స్వరూప – నరసింహ దంపతుల కుమారుడు.డా. బాలకృష్ణ ప్రత్యేకత ఏమిటంటే, ఆయన విద్యా ప్రస్థానం మరియు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పట్ల ఉన్న మక్కువ. ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలో ఆయన విద్యార్థి నాయకుడిగా ఓయూ జేఏసీ లో చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ సమయంలోనే ఆయన ఎ%శీ%ఎ. ఇంగ్లీష్, (సైకాలజీ) (ఇవి రెండూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి), ఎంకం,ఓయూ, M.Ed (The English and Foreign Languages University, Hyderabad) చదివారు. ఇదంతా ఉద్యమ కేంద్రంగా ఉన్న ఒస్మానియా యూనివర్సిటీలో ఉండేందుకు కృషి చేసినాయి.విద్య మరియు ఉద్యమాలతో పాటు, డా. బాలకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుల్లో అనేక ప్రజాహిత వ్యాజ్యాలు (PILలు) దాఖలు చేసి, తెలంగాణ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు మరియు సామాన్య ప్రజల కోసం న్యాయం కోసం పోరాడుతున్నారు. ఉద్యోగ నియామకాలలో పారదర్శకత, విద్యా హక్కుల విషయంలో సమానత్వం, పాలసీ మార్పులు వంటి అంశాలపై తన ద్వారా ప్రభుత్వాన్ని స్పందింపజేశారు.ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు , విద్యార్థి నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు మరియు అధ్యాపకులు, టీచర్లు డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ కు హృదయపూర్వకంగా అభినందిచారు.

## సీజనకు ముందే మహొత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం,

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 08

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డి ఆర్ సుజాత డి ఆర్ వాణిశ్రీ వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి చెట్లను పెంచుట వరి,పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించడం జరిగింది.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే మహొత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది. గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్,సంజీవరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడుబక్క శ్రీనాథ్,క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు కాబట్టి వారి యొక్క సలహాలను సూచనలను పొందాలన్నారు.హెచ్ ఓ కవిత ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్సండే ప్రియాంక కు జియోఫిజిక్స్ లో ఓయూ డాక్టరేట్

### పేదరికాన్ని జయించి... డాక్టరేట్ సాధించి... అందరికీ ఆదర్శంగా నిలిచిన యువతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 8.... ఓ వైపు పేదరికం...మరోవైపు విద్యావిషయాల్లో ఎంతో వెనుకబడిన ప్రాంతం... అయినా ఇవేమీ ఆమె సంకల్పాన్ని కుంగదీయలేదు. ఈ పోటీ ప్రపంచంలో మనకంటూ.. ఓ స్థానాన్ని సంపాదించుకోవడం, ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం నిజంగా కత్తిమీద సామే. కానీ ఆమె ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం ఈ అడ్డంకులను అవలీలగా దాటేశాయి. అలుపెరుగని కృషి, అనితర పట్టుదల ఉంటే కొండల్ని అయినా పిండి చేయగలం...అవకాశం రావాలే గానీ అతివలు ఏదైనా అందిపుచ్చుకోగలరని%తొ% ప్రఖ్యాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి జియోఫిజిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా సాధించి మరోసారి రుజువు చేశారు తక్సాండే ప్రియాంక. "సుద్ద వాగు బేసిన్‌లో జలాశయం– సంభావ్య మండలాల మూల్యాంకనం – తెలంగాణలోని నిర్మల్ జిల్లా భైంసా ప్రాంతంలో భౌగోళిక, భౌగోళిక ఎలక్ట్రికల్, జియో కెమికల్ విధానాల ఆధారంగా సమగ్ర అధ్యయనం" అనే అంశం పై ప్రియాంక ప్రొఫెసర్ బి. వీరయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసుకుని, పరిశోధన పత్రాలను ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన తక్సాండే లక్ష్మణ్ రావు, గంగ కూతురైన ప్రియాంక డిగ్రీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో, ఫిజిక్స్‌లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో పూర్తి చేశారు. తన పరిశోధన భూగర్భజల అన్వేషణకు, అలాగే నీటి సమస్య పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రియాంక తెలిపారు. తన పరిశోధనకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ వీరయ్య సహకారం మరిచిపోలేనిదని, ఆయన సహాయ సహకారాల వల్లే తాను ఈ పీహెడీ పట్టా సాధించగలిగానని, ఇంతటి సహకారాన్ని అందించిన ప్రొఫెసర్ బి. వీరయ్యకు ప్రియాంక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యంగా పిత, స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు తన ఈ డాక్టరేట్‌ను అంకితం ఇస్తున్నట్లు ప్రియాంక స్పష్టం చేశారు. ఈ పరిశోధనలో పూర్తిగా అండగా నిలిచిన తన తల్లిదండ్రులు లక్ష్మణ్‌రావు–గంగా, తన సోదరుడు క్రాంతికుమార్, సోదరి సంగీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటునందించి, వెన్నుదన్నుగా నిలిచిన తన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ, అదేవిధంగా తన ఈ ప్రయాణంలో ఎంతో అండగా నిలిచిన డాక్టర్ లింగస్వామికి ఈ సందర్భంగా ప్రియాంక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ ను కలిసిన నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 8.... జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణన్ ను వికలాంగుల సంఘం నాయకులు గురువారం కలిసి వారి సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వీ.కర్ణన్ కలిసిన కొల్లి నాగేశ్వరరావు, పంది శ్రీనివాస్, జంగిలి శ్రీనివాస్, వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అలాగే వికలాంగులకు అన్ని విధాల ఆదుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు, రామచందర్ పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి కి కాప్రా ప్రెస్ క్లబ్ ఘన నివాళి ప్రజల పక్షపాతి రాజన్న

కాప్రా,వార్త మిర్రర్,మే 8:మాజీ ఎమ్మెల్యే ఉప్పల్ నియోజకవర్గం మొట్టమొదటి శాసన సభ్యులు బండారి రాజి రెడ్డి మృతికి కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు.ముందుగా బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కాప్రా మున్సిపల్ చైర్మన్ గా ఉప్పల్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన జననేత బండారి రాజి రెడ్డి మృతి తీరని లోటు అని అన్నారు.ఉప్పల్ నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి పరిచి,పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ కు అధ్యక్షుడు పటేల్ నరసింహులు,బెలిదె అశోక్,ఎంపల్లి పద్మా రెడ్డి,జి. హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్,జి. శ్రీనివాసరావు, వెంకట్, కీర్తి శ్రీనివాస్,యాటా రాజు,జి.రోజా రాణి,వి. శ్రీరామ చంద్రమూర్తి, వెంకటాపురం రవి,గంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.